# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.



నిన్నటి 'విద్య' తరువాయి...

- ప్రపంచ శ్రేణి కన్సార్టియంతో భారత్‌లో తొలి లిథియం అయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు కోసం బీహెచ్ఈఎల్ ఏ సంస్థతో చర్చలు జరుపుతోంది? – *లిబ్‌కాయిన్*
- ప్రపంచపు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు 2019 ర్యాంకుల్లో ఎంత శాతం పెరిగిన జీడీపీతో భారత్, యునైటెడ్ కింగ్‌డమ్‌ను అధిగమించింది? – *1.65%*
- కోతి జ్వరం అనే క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్ (కెఎఫ్‌డీ) కేసులు కొత్తగా ఏ రాష్ట్రంలో నమోదయ్యాయి? – *కర్ణాటక*
- ప్రైవేట్ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాలు రూపొందించిన 7 ఉపగ్రహాలను మోసుకెళ్లే ఎప్సిలాన్–4 రాకెట్‌ను ప్రయోగించిన దేశం? – *జపాన్*
- దక్షిణధ్రువ సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేసిన మొదటి మహిళా ఐపీఎస్ డీఐజీ, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) అధికారి ఎవరు? – *అపర్ణా కుమార్*
- అమెరికన్ మిసైల్ డిఫెన్స్ ఏజెన్సీ సహకారంతో రూపొందించిన సుదీర్ఘ శ్రేణి యాంటీ బాలిస్టిక్ మిసైల్ యారో 3 క్షిపణి వ్యవస్థను విజయవంతంగా పరీక్షించిన దేశం? – *ఇజ్రాయిల్*
- జస్టిస్ సంజీవ్‌ఖన్నాతో పాటు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, సుప్రీం కోర్టుకు ఎవరిని సిఫార్సు చేశారు? – *జస్టిస్ దినేశ్ మహేశ్వరి*
- సుప్రీం కోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాగా ఎవరు నియమితులయ్యారు? – *సంజీవ్ జైన్*
- 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్న తొలి హిందూ అభ్యర్థి? – *తులసీ గబార్డ్*
- స్వీడన్ ప్రధానిగా 2019 జనవరి 18న రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు? – *స్టీఫన్ లోఫ్వెన్*
- లారెస్ వరల్డ్ కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు నామినేషన్ పొందిన తొలి భారత మహిళా రెజ్లర్? – *వినీశ్ ఫోగట్*
- క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో ఆస్ట్రేలియా గడ్డపై ద్వైపాక్షిక సిరీస్‌ను కైవసం చేసుకున్న తొలి పర్యాటక జట్టు? – *భారత్*
- ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) పురుషుల టెస్టు, ఒక్కరోజు అంతర్జాతీయ క్రికెట్ జట్లకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేసింది? – *విరాట్ కోహ్లీ*
- సుభాశ్ చంద్రబోస్ 122వ జయంతిని దేశవ్యాప్తంగా ఎప్పుడు జరుపుకున్నారు? – *జనవరి 23*
- జపాన్ ప్రైజ్ ఫౌండేషన్ – బయోలాజికల్ ప్రొడక్షన్, ఎకాలజీ రంగంలో 2019 జపాన్ ప్రైజ్ విజేత అయిన భారత సంతతి ప్రొఫెసర్? – *డాక్టర్ రతన్ లాల్*
- అమరాబాద్, కవాల్ ప్రాంతాల్లో పులుల సంరక్షణ కోసం స్టేట్ టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన రాష్ట్రం? – *తెలంగాణ*
- వివిధ దేశాల్లోని ప్రవాస భారతీయులను ఏటా రెండుసార్లు దేశంలోని అన్ని తీర్థస్థలాలను సందర్శింపజేసేందుకు ప్రారంభించిన పథకం? – *ప్రవాసీ తీర్థ దర్శన్ యోజన*
- దీన్ దయాళ్ హస్తకళా సంకుల్‌లోని హస్తకళల భవన సముదాయం–సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రధాన మంత్రి ఎక్కడ ప్రారంభించారు? – *వారణాసి, ఉత్తరప్రదేశ్*
- అంతర్రాష్ట్ర వాణిజ్యం 'ఇ–నామ్' ను తొలిసారిగా తెలంగాణ వేరుశనగ రైతుకు, ఏ రాష్ట్ర వర్తకునికి మధ్య ప్రారంభమైంది? – *ఆంధ్రప్రదేశ్*
- జన్ శిక్షాన్ సంస్థాన్(జేఎస్ఎస్) జాతీయ సదస్సు ఎక్కడ జరిగింది? – *న్యూఢిల్లీ*
- జాతీయ ఓటర్ల దినం 2019 జనవరి 25న దివ్యాంగుల కోసం ఓటర్ హెల్ప్‌లైన్ నంబర్ 1950తో పాటు ఓ మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం? –*మిజోరాం*
- ఏ రాష్ట్రంలోని కొన్ని నిర్ణీత ప్రాంతాల్లో అముల్ తొలిసారిగా 'అముల్ క్యామెల్ మిల్క్' పేరుతో ఒంటె పాల విక్రయాన్ని ప్రారంభించింది? –*గుజరాత్*
- 2019 జనవరి 26న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏ మాజీ రాష్ట్రపతికి భారత రత్న అవార్డును ప్రదానం చేశారు? – *ప్రణబ్ ముఖర్జీ*
- 2019లో పద్మశ్రీ అవార్డు పొందిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు? – *సునీల్ ఛత్రీ*
- 2019లో పద్మభూషణ్ అందుకున్న పర్వతారోహకుడు/పర్వతారోహకురాలు? – *బచేంద్రీ పాల్*
- 'కళ–గాత్రం–జానపదం' విభాగంలో 2019 పద్మవిభూషణ్ గ్రహీత? – *తీజాన్ బాయ్*
- వ్యవసాయం విభాగంలో 2019 పద్మశ్రీ ఎవరిని వరించింది? – *యడ్లపల్లి వెంకటేశ్వర రావు*
- భారత 70వ గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు? – *సిరిల్ రామపోస*
- సైనికునిగా మారిన ఉగ్రవాదికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అత్యున్నత శాంతి పురస్కారం అశోకచక్రను ప్రదానం చేశారు. ఆయన పేరు? – *లాన్స్ నాయక్ నాజిర్ అహ్మద్ వణి*
- ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీస్ ఏ పదాన్ని 2018– ఏడాది హిందీ పదంగా ప్రకటించింది? – *నారీ శక్తి*
- ట్రైన్–18ని తొలిసారిగా దేశీయంగా అభివృద్ధిచేసిన యంత్రరహిత హైస్పీడ్ రైలుగా రైల్వే మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఆ రైలు పేరు? – *వందే భారత్ ఎక్స్‌ప్రెస్*
- ఐఆర్‌సీటీసీ నిర్వహించిన 'భారత్ రైళ్లలో పరిశుభ్రత సర్వే'లో ఏ రైల్వే విభాగం అగ్రస్థానం దక్కించుకుంది? – *దక్షిణ రైల్వే*
- సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల (MSME) దక్షిణ సంఘం 2019 జనవరి 29న దక్షిణభారత ఎంఎస్ఎంఈ సదస్సు–2019ను ఎక్కడ నిర్వహించింది? – *బెంగళూరు*
- పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దబోలిమ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత తొలి భౌగోళిక సూచీ (జీఐ) కేంద్రాన్ని ప్రారంభించింది. ఇది ఏ రాష్ట్రంలో ఉంది? – *గోవా*
- 2019 జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో విస్తారమైన ప్రాతినిధ్యానికి(ట్యాబ్లో రిప్రజెంటేషన్) ప్రథమ బహుమతి పొందింది? – *భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్)*
- మలేషియా నూతన రాజుగా ఎవరు ఎన్నికయ్యారు? – *సుల్తాన్ అబ్దుల్లా*
- 2019 మార్చి 18 నుంచి 27 వరకూ 'భారత్ – ఆఫ్రికా ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్‌సైజ్(ఐఏఎఫ్‌టీఎక్స్)' ఎక్కడ జరిగాయి? – *పుణె, మహారాష్ట్ర*
- 2020లో తొలి భోజ్‌పురి ఉత్సవంతో పాటు భగవద్గీత మహోత్సవాన్ని హరియాణ ప్రభుత్వంతో కలిసి నిర్వహించనున్న దేశం? – *మారిషస్*
- 2019 జనవరి 22న ప్రపంచంలోనే పొడవైన త్రీడీ ప్రింటెడ్ కాంక్రీట్ వంతెన ఎక్కడ ప్రారంభమైంది? – *షాంఘై, చైనా*
- ఇ–మార్కెట్ అనే అంచనా పరిశోధనా సంస్థ ప్రకారం 2019లో ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ మార్కెట్‌గా అవతరించనున్న దేశం? – *చైనా*
- మిగులు విద్యుత్తును అర్థవంతంగా, అవసరాలకు వినియోగించుకోవడానికి వీలుగా ఎనర్జీ బ్యాంకింగ్ మెకానిజమ్‌ను ఏ దేశంతో కలిసి ఏర్పాటు చేయడానికి భారత్ అంగీకరించింది? – *నేపాల్*
- చెరకు రసాన్ని జాతీయ పానీయంగా ప్రకటించిన దేశం? – *పాకిస్తాన్*
- ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్ 2018లో భారత్ ర్యాంక్? – *78*
- వ్యవసాయ సంక్షోభ ఉపశమనం కోసం రైతులకు యూనివర్సల్ బేసిక్ ఇన్‌కం(యూబీఐ) స్థానే బేషరతు నగదు బదిలీని తన ఎకోర్యాప్ నివేదికలో సిఫార్స్ చేసిన బ్యాంక్? – *ఎస్‌బీఐ*
- అంతర్జాతీయ ప్రయాణికులతో ప్రపంచంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయంగా వరుసగా ఐదోసారి స్థానం దక్కించుకుంది? – *దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం*
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా సెంట్రల్ బ్యాంకులు ప్రారంభించిన కామన్ డిజిటల్ కరెన్సీ పేరు? – *అబెర్*
- నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లంబా కొత్త నావెల్ ఎయిర్ బేస్ 'ఐఎన్ఎస్ కొహస్సా'ను ఎక్కడ అప్పగించారు? – *అండమాన్, నికోబార్ దీవులు*
- సుదీర్ఘ శ్రేణి ఉపరితలం–గాలి క్షిపణిని (ఎల్ఆర్–ఎస్ఏఎమ్) డీఆర్‌డీఏ, ఏ దేశ సహకారంతో ఉమ్మడిగా అభివృద్ధి చేసి ఒడిశా తీరంలో ఐఎన్ఎస్ చెన్నై నుంచి విజయవంతంగా పరీక్షించింది? – *ఇజ్రాయిల్*
- భారత్–దక్షిణాసియాలో నత్రజని కాలుష్యాన్ని అధ్యయనం చేసే పరిశోధనా పథకం– సౌత్ ఏషియన్ నైట్రోజన్ హబ్‌కు నిధులు సమకూరుస్తానని ప్రకటించిన దేశం? – *యునైటెడ్ కింగ్‌డమ్*
- ప్రపంచ ఆరోగ్య సంస్థ–డబ్ల్యూహెచ్ఓ నివేదిక ప్రకారం ప్రపంచంలోని సగానికి పైగా క్షయ కేసులు నమోదవుతున్న దేశం? – *భారత్*
- యాంటీబయోటిక్‌లను తట్టుకునే జన్యువును ఆర్కిటిక్ ప్రాంతంలో కనుగొన్నారు. దాని పేరు? – *సూపర్‌బగ్*
- 2019 జనవరి 30న పాటించిన ప్రపంచ క్షయ నిర్మూలన దినం నేపథ్యం? – *వివక్ష, నింద, పక్షపాతం అంతం*
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా ఎవరు నియమితులయ్యారు? – *హరీశ్ అహ్లూవాలియా*
- పాకిస్తాన్‌లో తొలిసారిగా సివిల్ జడ్జిగా నియమితులైన హైందవ మహిళ? – *సుమన్ కుమారి*
- రెండు వేర్వేరు రంజీ సీజన్లలో వెయ్యి పరుగులు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్? – *వసీం జాఫర్*
- 2020 టోక్యో ఒలంపిక్స్ కోసం 11 విభాగాల్లో 123 అథ్లెట్ల శిక్షణా కార్యక్రమం 'ఆపరేషన్ ఒలంపిక్స్' 2019 జనవరి 25న ఏ రాష్ట్రంలో జరిగాయి? – *కేరళ*
- ఇండోనేషియాలోని జకార్తాలో దైహత్సు ఇండోనేషియా మాస్టర్స్ 2019 పేరుతో జరిగిన ఇండోనేషియా మాస్టర్స్ 2019 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేత? – *సైనా నెహ్వాల్*
- 2019 జనవరి 25న దేశవ్యాప్తంగా జరుపుకున్న 9వ జాతీయ ఓటర్ల దినం (ఎన్‌వీడీ) నేపథ్యం? – *ఒక్క ఓటరు నమోదును కూడా అలక్ష్యం చేయకూడదు.*
- సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన 'జిందగీనామా' నవల రచయిత? – *కృష్ణ సోబ్తి*
- నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (NSSO)కు చెందిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (PLFS) ప్రకారం భారతదేశ నిరుద్యోగిత రేటు 2017–18లో గత 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఎంత శాతానికి చేరుకుంది? – *6.1 శాతం*
- మహాత్మా గాంధీతోపాటు మరో 80 మంది సత్యాగ్రహీల విగ్రహాలను, జాతీయ ఉప్పు సత్యాగ్రహ స్మారకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ ఆవిష్కరించారు? – *దండి, గుజరాత్*
- బీట్ కానిస్టేబుళ్ల రియల్ టైమ్ లొకేషన్ పర్యవేక్షణ లక్ష్యంగా ఇ–బీట్ వ్యవస్థను ఏ రాష్ట్ర జిల్లా పోలీసులు ప్రారంభించారు? – *కడలూరు, తమిళనాడు*
- 'ఛాలెంజస్ ఆఫ్ ఛేంజ్, రీడిఫైనింగ్ ది వ్యాల్యూ ఆఫ్ చైన్' నేపథ్యంతో అంతర్జాతీయ సుగంధద్రవ్యాల సదస్సు– 2019, నాలుగో ఎడిషన్ ఎక్కడ జరిగింది? – *హైదరాబాద్*
- కేంద్ర మంత్రి మనోజ్ సిన్హా కుంభమేళా పై ప్రత్యేక స్టాంపును విడుదల చేశారు. దాని విలువ? – *5 రూపాయలు*
- ఏ దేశంతో, ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్మెంట్ విధానం కింద సుమారు 73000 సిగ్ సావెర్ రైఫిళ్ల ప్రొక్యూర్మెంట్‌కు రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు? – *అమెరికా*
- 'ప్రిజన్ డిజైన్'పై తొలి జాతీయ సదస్సు ఎక్కడ జరిగింది? – *విశాఖపట్నం*
- సంప్రదాయ కళల్లో యువతను ప్రోత్సహించేందుకు 'సోపన్ 2019' పేరుతో ఆరు రోజుల సంగీత, నృత్యోత్సవాలు ఎక్కడ జరిగాయి? – *న్యూఢిల్లీ*
- మోదీ ప్రభుత్వ పౌరసత్వ(సవరణ)బిల్లుకు నిరసనగా 2006లో తనకు లభించిన పద్మశ్రీ పురస్కారాన్ని తిరిగిచ్చిన మణిపురి సినీ నిర్మాత/దర్శకుడు ఎవరు? – *అరిబమ్ శ్యాం శర్మ*
- నేషనల్ హెల్త్ మిషన్ (NHM), మిషన్ స్టీరింగ్ గ్రూప్ 6వ సమావేశం ఎక్కడ జరిగింది? – *న్యూఢిల్లీ*
- ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక హైకోర్టు భవన సముదాయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ ఎక్కడ ప్రారంభించారు? – *అమరావతి*
- రైతులకు, వ్యాపారులకు వ్యవసాయ ఎగుమతి విధానంపై అవగాహన కల్పించడానికి తొలి రాష్ట్రస్థాయి అవగాహనా కార్యక్రమం 2019 ఫిబ్రవరి 2న ఎక్కడ జరిగింది? – *పుణె*
- కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, 2019 ఆసియా ఎల్‌పీజీ సదస్సును ఎక్కడ ప్రారంభించారు? – *న్యూఢిల్లీ*
- బహిరంగ మలవిసర్జన రహిత గ్రామీణ భారతం కోసం ప్రారంభమైన 'స్వచ్ఛ భారత్ మిషన్ – గ్రామీణ్ ప్రచార కార్యక్రమం పేరు? – *దర్వాజ బంద్– పార్ట్–2*
- పోటీపరీక్షల్లో నెగటివ్ మార్కుల సంప్రదాయానికి స్వస్తి పలకాలని పేర్కొన్న హైకోర్టు? – *మద్రాస్ హైకోర్టు*
- గోసంరక్షణ, భద్రత, అభివృద్ధి ద్వారా సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన పథకం పేరు? – *రాష్ట్రీయ కామధేను ఆయోగ్*
- రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జీరో ఫేటాలిటీ కారిడార్‌ను ప్రారంభించిన రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం? – *న్యూఢిల్లీ*
- ఏ నదిపై ఫరక్కా, పాట్నా మధ్య(జాతీయ జలమార్గం–1) రెండో దశ నదీ సమాచార వ్యవస్థ(ఆర్ఐఎస్) ప్రారంభమైంది? – *గంగా నది*
- 2017–2021 కార్యాచరణ ప్రణాళిక ప్రకారం హిందూ మహాసముద్ర రిమ్ అసోసియేషన్ (ఐఓఆర్ఏ)ను, దాని సభ్య దేశాల్లో విస్తరణ కోసం నిర్వహించిన సదస్సుకు వేదికైన రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం? – *న్యూఢిల్లీ*
- అరుణాచల్‌ప్రదేశ్‌లో నివసించే ఏ తెగ వారు 'బూరీ బూత్ యెల్లో' ఉత్సవాన్ని జరుపుకుంటారు? – *నైశి*
- 2019 ఫిబ్రవరి 5 నాటికి ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పరిధిలో అత్యధికంగా ఆసుపత్రులున్న రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం? – *గుజరాత్*
- క్షయవ్యాధిని పూర్తిగా అంతమొందించాలని ఏ సంవత్సరం నాటికి భారత్ లక్ష్యంగా పెట్టుకుంది? – *2025*

మిగతా రేపటి 'విద్య'లో... →